ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 16.12.2025 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుంచి ఏడురోజులపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో పర్యటిస్తారు.
2. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్, జోర్డాన్ ఒక ఉమ్మడి విధానాన్ని పంచుకుంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
3. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాకు చేరుకుంటారు.
4. 1971 యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని దేశం ఈరోజు విజయ్ దివస్‌ను జరుపుకుంటోంది.

----------------------------------

**PREZ WINTER SOJOURN**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఏడు రోజుల పర్యటనకు ఈరోజు బయలుదేరి వెళతారు. కర్ణాటకలోని మాలవల్లిలో ఈరోజు ఆది జగద్గురు శ్రీ శివరాత్రేశ్వర శివయోగి మహాస్వామి వారి 1066వ జయంతి ఉత్సవాలను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. రాష్ట్రపతి రేపు తమిళనాడులో పర్యటిస్తారు. అక్కడ ఆమె వెల్లూరు స్వర్ణ దేవాలయంలో పూజలో పాల్గొంటారు. అనంతరం శీతాకాల విడిది కోసం సికింద్రాబాద్‌లోని బోలారంలో ఉన్న రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును

రాష్ట్రపతి ప్రారంభిస్తారు. శనివారం హైదరాబాద్‌లో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే 'భారతదేశం శాశ్వత జ్ఞానం, శాంతి, ప్రగతి మార్గాలు' అనే సదస్సులో రాష్ట్రపతి ముర్ము ప్రసంగించనున్నారు.

**NSD**

----------------------

**PM- JORDAN VISIT**

75 సంవత్సరాల దౌత్య సంబంధాలను జరుపుకోవడానికి సిద్ధమవుతున్న రెండు దేశాల మధ్య సన్నిహిత భాగస్వామ్యాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న అమ్మాన్‌లో జోర్డాన్ రాజు అబ్దుల్లా II ఇబ్న్ అల్ హుస్సేన్‌తో ప్రతినిధి బృందం స్థాయి చర్చలు జరిపారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, విప్లవ పోకడకు వ్యతిరేకంగా జోర్డాన్ అనుసరిస్తున్న దృఢ నిశ్చయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్, జోర్డాన్ ఒక ఉమ్మడి విధానాన్ని పంచుకుంటాయని నరేంద్ర మోదీ చెప్పారు.

**S/B-PM RELATION**

2015లో ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా తమ మధ్య జరిగిన మొదటి సంభాషణను గుర్తుచేసుకుంటూ, రాజు అబ్దుల్లా II మితవాదాన్ని ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న నాయకత్వాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఇరువురు నాయకులు వాణిజ్యం పెట్టుబడి, రక్షణ, భద్రత, పునరుత్పాదక ఇంధనం, ఎరువులు, వ్యవసాయం, సమాచార సాంకేతికత, డిజిటల్ సాంకేతికతలు, కీలకమైన ఖనిజాలు, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ ఔషధాలు, విద్య, పర్యాటకం, వారసత్వం, అలాగే సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలతో సహా బహుళ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చించారు.

**NSD**

----------------------

**PM ETHIOPIA**

మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాకు చేరుకుంటారు. ఆ దేశంలో ఆయన రెండు రోజుల పర్యటిస్తారు. నరేంద్ర మోదీ ఇథియోపియా ప్రధానమంత్రి డాక్టర్ అబియ్ అహ్మద్ అలీతో

ద్వైపాక్షిక సంబంధాలలోని అన్ని అంశాలపై విస్తృత చర్చలు జరుపుతారు. గ్లోబల్ సౌత్‌లో భాగస్వాములుగా, రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేయడానికి, ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నట్లు ప్రధానమంత్రి పర్యటన సూచిస్తోంది.

**NSD**

---------------------

**PM- ETHIOPIA HISTORY**

భారత్, ఇథియోపియా విద్య, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణ రంగంలో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తు సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నాయి. ఇథియోపియా విద్యార్థులు, నిపుణులకు భారత్ స్కాలర్‌షిప్, శిక్షణ అవకాశాలను అందిస్తోంది. ఇథియోపియాలోని భారత రాయబారి అనిల్ కుమార్ రాయ్ ఆకాశవాణితో మాట్లాడుతూ... ఇథియోపియాలోని భారతీయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో సమానమైన అనేక మంది అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ICCR ఇతర ప్రభుత్వ ప్రాయోజిత స్కాలర్‌షిప్ పథకాల కింద భారత్ లో చదువుకున్నారని అన్నారు. ఇథియోపియన్లు ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆగమనం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**NSD**

---------------------

**FINAL RS- ELECTION REFORMS**

రాజ్యసభలో నిన్న ఎన్నికల సంస్కరణలపై చర్చను తిరిగి ప్రారంభించారు. చర్చలో పాల్గొన్న న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ సంస్కరణలు, పనితీరు, పరివర్తన సూత్రం కింద దేశం అభివృద్ధి వైపు పయనిస్తున్నదని అన్నారు. నకిలీ ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని SIR చేస్తున్న కృషిని ఆయన సమర్థించారు. SIRను వ్యతిరేకిస్తున్న వారు SIR భారత రాజ్యాంగ వ్యవస్థాపకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదించిన ఆలోచన ఆధారంగా 'ఒక వ్యక్తి, ఒక ఓటు ఒక విలువ' అనే సూత్రంపై ఆధారపడి ఉందని మర్చిపోయారని ఆయన అన్నారు.

**S/B ARJUN RAM MEGHWAL**

**NSD**

**---------------------**

**VIJAY DIWAS**

1971 యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని దేశం ఈరోజు విజయ్ దివస్‌ను జరుపుకుంటోంది. దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీర సైనికుల త్యాగాలను ప్రతి సంవత్సరం ఈ రోజున, స్మరించుకుంటున్నారు. 1971లో ఇదే రోజున పాకిస్తాన్ దళాల అధిపతి జనరల్ ఏఏ ఖాన్ నియాజీ, 93 వేల మంది సైనికులతో కలిసి భారత సైన్యం ముక్తి బాహినితో కూడిన సంయుక్త దళాల ముందు బేషరతుగా లొంగిపోయారు. ఈ యుద్ధం ముగియడంతో తదనంతరం తూర్పు పాకిస్తాన్ బంగ్లాదేశ్‌గా విడిపోయింది.

**NSD**

**---------------------**

**JAISHANKAR- ABU DHABI**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న అబుదాబిలో ముబదలా ఇన్వెస్ట్ మెంట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ సీఈఓ ఖల్దూన్ ఖలీఫా అల్ ముబారక్‌ను కలుసుకున్నారు. ఆర్థిక సహకారానికి సంబంధించి కొత్తగా ఏర్పడుతున్న అవకాశాల గురించి ఆయనకు తెలియజేసినట్లు సామాజిక మాద్యమ పోస్టులో డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రపంచ భౌగోళిక-ఆర్థిక పరిస్థితిపైనా, భారత్, యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతపైనా తాము అభిప్రాయాలను పంచుకున్నామని మంత్రి తెలిపారు.

**NSD**

**---------------------**

**LS-SITHARAMAN-ECONOMY**

3.2 శాతం ప్రపంచ వృద్ధి రేటుతో పోలిస్తే 8.2 శాతం వృద్ధి రేటుతో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మారుతోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతి అంతర్జాతీయ సంస్థ దేశ వృద్ధి

అంచనాలను పెంచుతోందని ఆర్థిక మంత్రి చెప్పారు. నిన్న లోక్‌సభలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అనుబంధ పద్దులపై సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి ఈ విషయం తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఇంజనీరింగ్ వస్తువులు, రక్షణ వంటి రంగాలలో భారత్ నికర ఎగుమతిదారుగా ఆవిర్భవించిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

**NSD**

---------------------

**EVE -IMD WEATHER**

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో ఈరోజు దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుందని. భారత వాతావరణ శాఖ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, పంజాబ్‌లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో వాయువ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------

**AGRICULTURE-FICCI**

ప్రభుత్వం, పరిశ్రమల దార్శనికత ఒకటేనని, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనాలను అందించడం అని వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ కమిషనర్ ప్రవీణ్ కుమార్ సింగ్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన FICCI సుస్థిర వ్యవసాయ శిఖరాగ్ర సదస్సు అవార్డ్స్ 2025 ఐదవ ఎడిషన్‌లో ప్రసంగిస్తూ కమిషనర్ ఈ విషయం చెప్పారు. రైతు ఆదాయాలను మెరుగుపరచడానికి నేల సారం, వాటర్‌షెడ్ నిర్వహణ, వ్యర్థాల నుండి సంపద నమూనాలను మెరుగుపరచడం గురించి ఆయన వివరించారు. రైతులను మార్కెట్ మేథాతో అనుసంధానించడం, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉండే అవసరాల గురించి వారికి అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కూడా ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

**NSD**

---------------------

**TRIPTI** **MP-I**
**16.12.2025**

**PM- JORDAN VISIT**

Prime Minister Narendra Modi held delegation-level talks with Jordan's King Abdullah II ibn Al Hussein in Amman yesterday, underlining the close partnership between the two nations as they prepare to commemorate 75 years of diplomatic relations.

Prime Minister Modi commended Jordan's resolute stand against terrorism, extremism and radicalisation, emphasising that India and Jordan share a common approach to countering terrorism. The Prime Minister praised King Abdullah II's leadership in promoting moderation, recalling their first interaction on the sidelines of the United Nations in 2015, He said cooperation in this sphere would be further deepened alongside other areas of bilateral engagement. King Abdullah II reaffirmed Jordan's strong support for India's efforts in combating terrorism. More from our West Asia Correspondent:

**V/C-VINOD KUMAR**

***The two leaders discussed enhancing cooperation across multiple sectors including trade and investment, defence and security, renewable energy, fertilizers and agriculture, information technology and digital technologies, critical minerals, infrastructure, healthcare and pharmaceuticals, education, tourism and heritage, as well as cultural and people-to-people ties.***

***With India being Jordan's third-largest trading partner and bilateral trade valued at two-point-eight billion dollars, Prime Minister Modi proposed an ambitious target of increasing bilateral trade to five billion dollars over the next five years.***

***Prime Minister Modi called for collaboration between Jordan's digital payment system and India's Unified Payments Interface. Jordan remains an important supplier of fertilizers to India, particularly phosphates, and companies from both nations are in discussions for further investment in Jordan to meet India's growing demand for phosphatic fertilizers.***

**VINOD KUMAR/ AMMAN/ MAIL/0451**

**TRIPTI::JAIRAJ MP-II 16.12.2025**

**PM- ETHIOPIA HISTORY (WITH S/B FOR MORNING)**

India and Ethiopia share a long history of partnership in the sector of education, skilling, and capacity building. India has been offering scholarship and training opportunities to Ethiopian students and professionals through various scholarships. Talking to Akashvani News, Indian Ambassador to Ethiopia, Anil Kumar Rai said, many Presidents or Vice Presidents, which are equivalent to vice chancellors or registrars of Indian universities in Ethiopia, have studied in India under ICCR and other government-sponsored scholarship schemes. People, whether Indian or the Ethiopians both are eagerly waiting for Prime Minister Narendra Modi.

**(Byte- Anil Kumar Rai, Ambassader of India in Ethiopia)**

**CB/Sushil Chandra Tiwari,/Addis Ababa/0456**

**SJA NP-1 15.12.2025**

**JAISHANKAR- ABU DHABI**

External Affairs Minister Dr S Jaishankar today met with Managing Director and Group CEO of Mubadala Investment Company, Khaldoon Khalifa Al Mubarak in Abu Dhabi. In a social media post, Dr Jaishankar apprised him of emerging opportunities for economic cooperation. The Minister further said that they exchanged views on the global geo-economic situation and the need to further strengthen relations between India and UAE.

**<><>DRISHTI/SUPARNA/2234 HRS**

**TRIPTI MP-II 16.12.2025**

**PM ETHIOPIA**

On the second leg of his visit to the three nations, Prime Minister Narendra Modi will reach Addis Ababa, capital of Ethiopia this evening for a

two day visit. The Prime Minister will hold wide-ranging discussions with his Ethiopian counterpart Dr. Abiy Ahmed Ali on all aspects of bilateral relations. As partners in the Global South, the Prime Minister’s visit will reaffirm the two countries’ shared commitment to strengthening close ties of friendship and expanding bilateral cooperation. Our Correspondent covering the Prime Minister's visit has filed this report:

**(V/C- SUSHIL CHANDRA TIWARI)**

"***This will be Prime Minister Narendra Modi’s first visit to Ethiopia, but second to the African continent in this month. PM Modi is scheduled to hold talks with Ethiopian Prime Minister Abiy Ahmed Ali, a Nobel Peace Prize laureate on entire gamut of issues of bilateral Importance in Addis Ababa, which is also the headquarters of the African Union. In 2023, during India’s G20 Presidency, the African Union was admitted as a permanent member of the G20. The Visit reaffirms the shared commitment of both countries, as partners in the Global South, to strengthening friendship and expanding bilateral cooperation. Ethiopia is India's important and trusted partner in Global South and the African context and PM Modi will be holding several significant engagements during his two-day visit. Investments from India, agriculture, mining, digital public infrastructure, Solar Alliance and cybersecurity are expected to be among the key areas on the agenda for discussions between the Indian side and the Ethiopian leadership. During the visit, both leaders are expected to review regional and international issues also. Prime Minister Narendra Modi will also address a joint session of the Ethiopian Parliament. Sushil Chandra Tiwari, Aakashwani News, Addis Ababa, Ethiopia***'

<><><>

**Sushil Chandra Tiwari,/Addis Ababa, Ethiopia/MAIL/0509**

**TRIPTI::JAIRAJ** **MP-I**
**16.12.2025**
**LS-SITHARAMAN-ECONOMY**

Finance Minister Nirmala Sitharaman has said, India is becoming the fastest growing major economy with the 8.2 per cent growth rate as against the 3.2 per cent of the global growth. She said, every global institution is raising their growth outlook for the country in the current

fiscal. The Finance Minister said this in the Lok Sabha during her reply to the Supplementary Demands for Grants for 2025-26 yesterday. Slamming the Opposition for seeking response on US President Donald Trump's negative remark regarding country's economy, the Finance Minister stressed that India got rating upgrades from three major global agencies -- DBRS, S&P and R&I adding that India has proved critics wrong. She further stated that India has emerged as a net exporter in sectors such as electronics, pharmaceuticals, engineering goods and defence. The Finance Minister said, actual household consumption shows that the Bottom 40 per cent (B40) of the population is acquiring wealth and assets at a significantly faster rate than the Top 20 per cent (T20).

**S/B- SITHARAMAN**

Ms Sitharaman said, inequality in asset ownership has massively declined, particularly in urban areas, where the disparity for key assets like motor vehicles and refrigerators has shrunk dramatically. She added that growth over the last decade has been broad-based.

On Supplementary demands the Finance Minister said that new IITs, IIMs, and AIIMS are possible only through government spending on education. She noted that ₹53.83 lakh crore has been allocated to defence since 2014–15, adding that 16,000 MSMEs are emerging as game changers in strengthening India’s defence capability.

**S/B- SITHARAMAN**

Later, the Lok Sabha gave its nod to the Supplementary Demands for Grants - First Batch for 2025-26, seeking Parliament's approval for a gross additional expenditure of one lakh 32 thousand crore rupees.

The Lower House also approved the Appropriation (No.4) Bill, 2025. It seeks to authorise payment and appropriation of certain further sums from and out of the Consolidated Fund of India for the services of the financial year 2025-26. **DESK/ REPORTING/ IANS/ 0548**

**SJA NP-1 15.12.2025**

**AGRICULTURE-FICCI**

Agriculture Commissioner for the Department of Agriculture and Farmers Welfare, Praveen Kumar Singh, today said that the vision of the government and the industry is alike, that is, to promote sustainable development and also provide direct benefits to farmers. The

Commissioner said this while addressing the fifth edition of the FICCI Sustainable Agriculture and Summit Awards 2025 in New Delhi. He highlighted enhancing soil health, watershed management and waste to wealth models to improve farmer incomes. Mr Singh also noted the need to connect the farmers with market intelligence and educate them about the kind of requirements that will exist at the national and international levels in future. The Commissioner further mentioned to converge the sustainability efforts towards income, production, productivity, and the conservation of natural resources to become the trustees of Mother Nature.

**BYTE- PRAVEEN KUMAR (GNR MAIL)**

**<><>DRISHTI/2229 HRS**

**SANJIO EP-I 15.12.2025**

**EVE -IMD WEATHER**

The India Meteorological Department has forecast dense to very dense fog conditions over Madhya Pradesh and Uttar Pradesh tomorrow. Arunachal Pradesh, Assam, Meghalaya, Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura and Punjab will also experience dense fog conditions . According to the weather agency, northwest India will experience a gradual fall in minimum temperature by two degree Celsius during the next two days.

Meanwhile, The weather agency said that Andaman and Nicobar Island will likely to experience thunderstorms accompanied with lightning and gusty winds at isolated places.

**<><>NITIKA/AMAN/2017**

**SANJIO::RZ EPP**

**15.12.2025**

**FINAL RS- ELECTION REFORMS**

The Rajya Sabah today resumed discussion on Election Reforms. Intervening in the debate, Law and Justice Minister Arjun Ram Meghwal said nation is marching towards development under Narendra Modi government's principle of Reform, Perform and Transform. He strongly supported the ongoing exercise of SIR saying fake voters should be

removed from voter list. He said for this purpose, SIR exercise is being conducted. The Minister said government is committed to bringing reforms. **He said, those opposing SIR have forget that SIR is based on the idea put forward by the Founder of the Indian Constitution Baba Saheb Ambedkar that the Universal adult franchise is based on the principle of 'One person, one vote one value'.**

**S/B ARJUN RAM MEGHWAL**

**<><><> ANAND/ SUPARNA/ ANUPAM/ 1945 HRS**

**TRIPTI MP-I**
**16.12.2025**
**PREZ WINTER SOJOURN**

President Droupadi Murmu will embark on a seven day visit to Karnataka, Tamil Nadu and Telangana today. In Karnataka, the President will inaugurate the 1066th Jayanthi celebrations of Adi Jagadguru Sri Shivarathreeshwara Shivayogi Mahaswamiji at Malavalli today. President will be in Tamil Nadu tomorrow, where she will perform darshan and aarti at the Golden Temple, Vellore. Later, she will reach Rashtrapati Nilayam, Bolarum, Secunderabad for a winter sojourn. The President will inaugurate the National Conference for the Chairpersons of Public Service Commissions, organised by the Telangana Public Service Commission at Hyderabad on Friday. President Murmu is also scheduled to address a conference on 'Timeless Wisdom of Bharat: Pathways of Peace and Progress', organised by Brahma Kumaris Shanti Sarovar to mark its 21st Anniversary in Hyderabad on Saturday.

**<<<>>> CB/0558**

**TRIPTI MP-I**
**16.12.2025**
**VIJAY DIWAS**

The nation is celebrating Vijay Diwas today to commemorate India's victory over Pakistan in 1971 war. Every year on this day, the nation remembers the ultimate sacrifice of the bravehearts whose stories inspire every Indian, and remain a source of national pride. It was on this day in 1971, the chief of the Pakistani forces, General AA Khan Niazi, along with 93 thousand troops, had surrendered unconditionally to the allied forces consisting of Indian Army and Mukti Bahini. The end of the war also

resulted in subsequent secession of East Pakistan into Bangladesh.

**<><>PALLAVI/0621**